# కర్నూలు | నంద్యాల వార్త

18 మే , 2024 శనివారం పేజీలు 4


## ప్రమాదకరంగా జీడీపీ కుడి, ఎమడ కాలువల గట్లు..!

- ద్విచక్రవాహనాలు,కార్లు స్కిడ్ అవుతూ ప్రమాదాలు
- అధికారులు స్పందించాలి

**గోనెగండ్ల మే 17 ప్రభాతవార్త**
గాజులదిన్నె ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల దగ్గర ఉన్న రహదారిపై మట్టి పేరుకు పోవడంతో వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఇదే దారి వెంట పిల్లిగుండ్ల,నెరుదుప్పల,ఒంటెడుదిన్నె,ఎర్రబాడు,పత్తికొండ,ఈద ులదేవర బండ,బీ సెంటర్,బండగట్టు గ్రామాల ప్రజల రాక పోకలతో ఈరోడ్డు రద్దీగా ఉంటుంది.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టు కట్టకు వేసిన మన్ను కొట్టుకు వచ్చి రహదారిపై నిలుస్తుంది.దీంతో నీటి బురద కారణంగా వామానాల రాక పోకలకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికి దాదాపు 15 మంది ద్విచక్రవాహన దారుల వాహనాలు అదుపుతప్పి కింద పడటంతో వాహనదారులు గాయాల పాలైన సంఘటనలు చోటు చేసుకున్నాయి.అందులో ఇద్దరికి చేతిఎముకలు విరిగి సంఘటనలు చోటుచేసుకున్నాయి.ఏమాత్రం వాహనం అదుపుతప్పినా రహదారికి పక్కనే ఉన్న జీడీపీ కాలువలోని నీటిలో పడిపోవాల్సి ఉంటుంది.శుక్రవారం ఉదయం కోడుమూరు నుంచి పత్తికొండకు వెళ్లేకారు బురద కారణంగా అదుపుతప్పి కాలువ గట్టు దగ్గర అదృష్టవశాత్తు నిలిచిపోయింది.లేక పోతే కాలువలో కారు పడే ప్రమాదం జరిగేది. కుడి,ఎడమ కాలువలకు రక్షణ గోడ కట్టక పోవడంతో రాత్రి పూట మరింత ప్రమాదకరంగా మరింది. ఇప్పటికై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



## నంద్యాల జిల్లాలో.. విజృబిస్తున్న అతిసారా..!

: మంచం పట్టిన ఎర్రగుంట్ల
: ఎర్రగుట్లలో మిరల్ వాటరు ప్లాంటులో కలుషిత నీరు.
: అతిసారా బారీన పడ్డ 20మది
: రామతీర్థములో మహిళమృతి



**నంద్యాల, మే 17,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిల్లాలోని చాలా గ్రామాల్లో అతిసారా వ్యాదిన పడి మహిళలు ఆసుపత్రి పాలు అవుతున్నారు. ఈ అతిసారా వల్ల రామతీర్థము ఏకంగా ఒక మహిళ మృతి చెందారు. గ్రామాల్లో మినరల్ వాటరు ప్లాంటుల్లో కలుషిత నీరు రావడం వాటిని గ్రామస్తులు తాగడములో అతిసారా వ్యాది సోకింది. వివరాల్లోకి వెల్లితే బండిఅత్మకూరు మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో చాలా కాల క్రితమే ఈ మినరల్ వాటరు ప్లాంటును ఏర్పాటు చేశారు.అయితేచ దాని మెయింటినెన్సు సరిగా లేక పోవడముతో నీరు కలిషితము కావడము జరిగింది. దీనికి ఆనీటి తాగిన గ్రామ ప్రజలకు వాంతులు, విరేచనాలు కావడము జరిగింది. గ్రామంలో ఒక ఇంట్లో ప్రారంభమైన అతిసారా చివరికి 20మందిక సోకడముతో వారికి అసుపత్రికి తరలించారు అలాగే బనగానపల్లె మండలంలోని రామతీర్థము గ్రామంలో ఈ అతిసారా వ్యాది సోకడము జరిగింది.దానిని నివారించడానికి జిల్లా వైద్యాదికారి నేతృత్వంలో గురువారము వైద్యశిబిరము ఏరా ్టు చేశారుకాని అక్కడ శక్రవారము ఓ మహిళ మృత్యువు వాతన పడింది.ఒక వైపు ఎడంలు మరొక వైపు ఈదురుగాలు,వర్షాలు కురువడముతో వాతావరణ ములో మార్పు రావడముతో వ్యాదులు ప్రభులుతున్నాయని వైద్యులు అంటున్నారు. మొత్తం మీద నంద్యాల జిల్లా చాలా గ్రామాల్లో అతిసారా వ్యాది ప్రభలి జనము ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.



## టెన్షన్.. జూన్ 4న.. అటెన్షన్..!

- విజయం వరించేదెవరిని..?
- పెరిగిన ఓటింగ్ శాతంపైనే చర్చ
- మేమే గెలుస్తాం అంటూ.. ఇరు పార్టీలు ధీమా..
- అంతర్మథనంలో అభ్యర్థులు





**సార్వత్రిక సమరంలో కీలకమైన పోలింగ్ ఘట్టం ముగిసింది.అభ్యర్థుల భవితవ్యం ఈవిఎంలలో నిక్షిప్తమైంది. దీంతో ఎన్నికల్లో గెలుపుపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గెలుపుపై అభ్యర్థులు ఆశలు పెట్టుకున్నారు. తాము ఎన్నికల్లో వ్యవహరించిన తీరే తమను గెలిపిస్తాదని నమ్మకంతో ఉన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రచారం జోరుగా సాగింది. కుటుంబం మొత్తం గ్రామాల్లో, పట్టణంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పార్టీల ఫిరాయింపులతో పాటు ఎత్తులకు పై ఎత్తులు వేశారు. ఆయా పార్టీల అధినేతల పర్యటనల వేగం కూడ పెరిగింది. గెలుపుకోసం వైసిపి, టిడిపి నేతలు అనేక తంటాలు పడ్డారు. దీంతో 45 రోజులు నువ్వా..నేనా అన్నట్లు ప్రచారం సాగింది. ఈనెల 13న పోలింగ్ జరిగిన తరువాత ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి నేతలు, కార్యకర్తల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పోలింగ్ సరళి చూసి టిడిపి నేతలు తమదే గెలుపనే ధీమాలో ఉన్నారు. వైసిపి నేతలు గ్రామీణ ప్రాంతాల్లోని ఓట్లు తమవేనని, విజయ తమదేననే చెబుతున్నారు. మరోవైపు భారీ స్థాయిలో పార్టీ నాయకులు బెట్టింగ్‌లు కాస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉద్యోగస్తులు, పోస్టల్ బ్యాలెట్ భారీగా జరగడం కూడా వైసిపికి అనుకూలమైనవిగా ఆపార్టీ నేతలంటున్నారు. దీంతో వైసిపి నేతలు విజయం తమదే అంటున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి నేతలను పందేలకు పిలుస్తున్నట్లు సమాచారం.**

• వివరాలు 2లో

**ఎమ్మిగనూరు క్రైం, మే 17 ప్రభాతవార్త:**

**- మేమే గెలుస్తాం అంటూ ఇరు పార్టీలు ధీమా.!**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జరిగిన పోలింగ్ తమకే అనుకూలమని అటు వైసిపి ఇటు ఎన్డీఏ కూటమి పార్టీలో గొప్పలు చెప్పుకుంటున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 82శాతం ఓట్లు పోల్ అయ్యాయి. సాధారణంగా ప్రభుత్వ వ్యతిరేకత సమయంలో ఇలాంటి భారీ పోలింగ్ జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అదే తమకు వర్తిస్తుందని ఎన్డీఏ కూటమి పార్టీలు అంటున్నాయి. రాష్ట్రంలో ఐదేళ్ల పాటు ప్రజలు హింసపడ్డారని, సీఎం జగన్ పాలనలో దౌర్జన్యాలు మితిమీరాయని ఈ పరిపాలన నుండి విముక్తి పొందడానికి ఓటర్లు ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ బారులు తీరారని కూటమి పార్టీల నేతలు అంటున్నారు.. కాదు.. కాదు.. రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు భారీ పోలింగ్ కు దారితీసాయి..ఐదేళ్లపాటు ప్రతి కుటుంబంలోనూ లబ్ది పొందిన ఓటర్లు ఉదయాన్నే బారులు తీరి వైసిపికి అనుకూలంగా ఓటు వేయడానికి పోటిపడ్డారని వైసిపి నేతలు అంటున్నారు. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో మహిళలు క్యూ లైన్‌లలో భారీగా కనిపించడం చూస్తే అధికార పార్టీకి అనుకూలమేనని వారు చెబుతున్నారు. అటు అధికార పార్టీ ..ఇటు ప్రతిపక్ష పార్టీల మాటలను పరిశీలిస్తే ఎవరి నమ్మకం వారికున్నట్టు అర్థమవుతోంది.

**- అంతర్మథనం..!**

ఎమ్మిగనూరు నియోజకవర ్గంలో ఎవరు గెలుస్తారన్న దానిపై ఒక స్పష్టత రావడం లేదు. ప్రదానంగా ఈ ఎన్నికల్లో వైసిపి, టిడిపి అభ్యర్థుల మధ్యనే ఉంది. ఓటర్లు తెలిపిన వివరాల ప్రకారం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఒక్కో ఓటుకు వెయ్యి రూపాయలు చొప్పున పంపిణీ

## సాధారణంగా సాగిన సర్వసభ్య సమావేశం..

- అజెండా అంశాలపై చప్పగా కొనసాగిన సభ..
- ఆలస్యంగా వచ్చిన ఇంచార్జీ ఎంపీడివో..




**కోసిగి, మే 17, ప్రభాతవార్త**
మండలంలో నెలకున్న వివిధ సమస్యలను సభా దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కారించే దిశగా ఏర్పాటు చేస్తున్న మండల సర్వసభ్య సమావేశం సర్వసాధారణంగా ముగిసింది.. ముఖ్యంగా ఈ సర్వసభ్య సమావేశాన్ని నడిపించాల్సిన ఎంపీడివో ఆలస్యంగా రావడం జరిగింది.. అప్పటికే సభ ముగింపు పలికారు..శుక్రవారం ఎంపీపీ లవకుశ పెండెకల్లు ఈరన్న అధ్యక్షతన కోసిగి సర్వసభ్య సమావేశంను నిర్వహించారు.. ఈ సభకు ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి హాజరు అయ్యారు.. ఈ సభను ఉద్దేశించి ఎంపీపీ లవకుశ ఈరన్న మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల కోడ్ ఉన్నందున జిల్లా అధికారులతో మాట్లాడి మండల సమావేశం నిర్వహించుకునేలా అనుమతిని తీసుకున్నట్లు తెలిపారు..ఈ నేపథ్యంలో సమావేశంలో చర్చించాల్సిన అంశాలను జిల్లా అధికారులే నిర్ణయించినట్లు ఇందులో భాగంగా మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ఖరీఫ్ సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈ వర్షాకాలంలో ముందస్తుగా తీసుకోవాల్సిన ఆరోగ్య సూత్రలపై సలహాలు, జాగ్రత్తలు ఇవి మాత్రమే అజెండా అంశాలుగా చర్చించాలని సూచించినట్లు చెప్పారు.. దీంతో గ్రామీణ మంచినీటి పారుదల శాఖ ఇంజనీరు మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ మండలంలో ఈ వేసవిలో మంచినీటి ఎద్దడి రాలేదని, అలాగే కోసిగి గ్రామంలో మైక్రో ఫిల్టర్ బెడ్లను ఏర్పాటు చేసి సుమారు 20లక్షల లీటర్ల నీటిని శుద్ధి చేసి గ్రామానికి సరఫరా చేస్తున్నామని తెలిపారు.. అలాగే జలజీవన్ మిషన్ కింద నేలకోసిగి, గౌడాగల్లు గ్రామాలలో ఇంటింటికి కొళాయిలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఇక వ్యవసాయాధికారి రాజు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా ఉందని, ఈ నెల చివరినాటికి నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందన్నార.. ఈ ఖరీఫ్‌కు సంబందించి ప్రభుత్వం నుంచి ప్రస్తుతం 210 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు, 10 క్వింటాళ్ల కంది, 10 క్వింటాళ్ల జీలుగు విత్తనాలను పంపిణీ చేస్తుందని తెలిపారు.. అనంతరం ఆరోగ్య సూపర్‌వైజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పడుతున్న వర్షాలకు నీటిని ఎక్కడపడితే అక్కడ తాగరాదని, ఇంట్లో నీటిని వేడిచేసి చల్లార్చి తాగాలనా న్నరు.. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు షౌకత్‌అలీ, హౌసింగ్ ఏఈ శేఖర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కాత్యాయిని, వెలుగు ఏపియం సత్యమ్మ, ఆర్ఐ శ్రీరాములు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు..

## మండే ఎండలకు.. ఉపశమనం..!



**హొళగుంద,మే 17,ప్రభాతవార్త**
మండలంలో గురువారం రాత్రి వర్షం కురవడంతో మండల ప్రజలు ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రాత్రి విస్తారంగా వర్షం కురవడంతో రైతన్నల మొహాల్లో సంతోషం వెల్లివిరిసింది. ఇలాంటి వర్షాలు ఇంకా రెండు,మూడు పడితే రైతన్నలు సేద్యం చేసుకునేందుకు వీలుటుందన్నారు. మండలం మొత్తం 32.2మీ.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. మండలంలో వర్షం విస్తారంగా కురవడంతో చిన్నపాటి వాగులు,వంకలు నిండాయి. గత కొద్దిరోజుల నుండి భానుడి ప్రతాపంతో అల్లాడిపోతున్న ప్రజలు,పశుపక్షాదులకు వర్షం రాకతో వాతావరణం చల్లబడింది. ఈ వర్షంతో మూగజీవాలు తాగేందుకు నీరు దొరికింది.

## కౌంటింగు కేంద్రాల్లో ఏర్పాట్లపై సమీక్ష..!



**నంద్యాల, మే 17,ప్రభాతవార్తప్రతినిధి**
సార్వత్రిక ఎన్నికల ముగిసిన పిదప కౌంటింగ్ కొరకు ఏర్పాటు చేసిన కేంద్రాలు సజావుగా ఉన్నాయా స్ట్రాంగ్ రూమ్‌ల తీరు తదితర వాటిపై ఎపి చీఫ్ ఎలక్షన్ కమీషన్ ముఖేస్‌మీనా కలెక్టరు యస్‌పిలు, ఐజిడిలు, సిపిలతో సమీక్ష నిర్వహించారు.అందులో బాగంగా నంద్యాల జిల్లా కలెక్టరు చాంబరులోముఖేష్‌మీనా సమీక్షలకు కలెక్టరు శ్రీనివాసులు, యస్‌పి రఘువీరారెడ్డిలు హాజరు కావడము జరిగిందిఈసందర్బముగా ముఖేష్‌మీనా మాట్లాడుతూ కౌటింగు కేంద్రాల్లో స్ట్రాంగు రూమ్‌లు, ఈవీయంలు, వీవీప్యాట్‌ల సురక్షత నిల్వతదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

## వర్షం రాకతో.. రైతన్నలు హర్షం..!

- వేసవి తాపం నుండి ఉపశమనం పొందిన ప్రజలు

**ఆలూరు,మే 17,ప్రభాతవార్త :**
గత రెండ్రోజుల నుండి ఆలూరు నియోజకవర్గంలో వర్షం కురవడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల నుండి భానుడి తాపానికి అల్లాడిన ప్రజలు ఓ మోస్తారు వర్షం కురవడంతో ప్రజలకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగింది. అలాగే నియోజకవర్గంలోని రైతన్నలు తమ పొలాలు దుక్కిదున్నే పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ ఏడాదైనా రైతులకు వాతావరణం అనుకూలించి మంచి వర్షాలు పడి రైతన్నలు ఆర్థికంగా నిలదొక్కువాలని పలువురు కోరుతున్నారు. గత ఏడాది వరుణుడు కరుణించకపోవడంతో రైతులు కరువు పరిస్థితులతో కొట్టుమిట్టాడారు. వేసిన పంటలు చేతికి రాక కరువుతో రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఈ ఏడాదైనా ఆ నష్టాల బాట నుండి బయటకు రావాలంటే ఈ ఏడాది వరుణుడు కరుణించాలని రైతన్నలు ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నారు. గత రెండ్రోజుల నియోజకవర్గంలో ముందస్తుగానే తొలకరి జల్లులు కురవడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




## మండలంలోని గ్రామాల్లో భారీవర్షం..!

- ముందస్తు వర్షాలతో రైతుల హర్షం - సేద్యానికి సిద్ధమవుతున్న రైతులు



**మంత్రాలయం,మే 17,ప్రభాతవార్త:**
ఈ సంవత ్సరం వరా ్షలు ముందుగానే కురుస్తున్నాయి. నైరుతి ఋతుపవనాలు రాకముందే అల్పపీడన ప్రభావంతో మంత్రాలయం మండలంలో గురువారం సాయంత్రం, అర్ధరాత్రి భారీవర ్షం కురిసింది.సాయంత్రం ఒగంట,రాత్రి సుమారు రెండుగంటలు ఏకధాటిగా వర ్షం కురిసింది.తీవ్ర ఎండలకు ఇబ్బందులు పడిన ప్రజలు,ప్రయాణికులు,భక్తులు ఈ వర ్షం కారాకతో ఉపశమనం పొందారు. ముఖ్యంగా మండలంలోని రాంపురం, కాచాపురం, ఖగ్గల్లు, మాధవరం, రచ్చుమర్రి, మాలపల్లి,సుంకేశ్వరి,సింగరాజనహళ్ళి,వగరూరు .వి.తిమ్మాపురం,బూదూరు,సూగూరు,చిలకలడోణ,కల్లుదేవకుంట,మంత్రాలయం,చెట్నహళ్ళి గ్రామాల్లో భారీవర ్షం కురిసింది.మండలంలో 49.6 ఎంఎం వర ్షపాతం నమోదైనట్లు అధికారులు తెలియజేశారు.ఈ సంవత ్సరం ము
ందస్తు వరా ్షలు కురుస్తుండడంతో మండలంలోని ఆయా గ్రామాల రైతులు హర ్షం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే రెండు భారీ వరా ్షలు రావడంతో రైతులు పొలం పనుల్లో బిజీ అయ్యారు.తమ పొలాలను దుక్కి దున్నుతు న్నారు. అయితే ఈ భారీ వరా ్షనికి ఆయా గ్రామాల్లో రోడ్లుసైతం అధ్వాన్నంగా తయా రయ్యాయి.మంత్రాలయంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో మోకాళ్ళలోతు నీరు వచ్చిచేరాయి. స్థానిక బస్టాండ్ నుండి రాఘవేంద్రపురం వెళ్ళేరోడ్డు ప్రజలు నడవడానికి వీలులేకుండా వర ్షపునీటితో నిండిపోయింది.

## సబ్ జైలును తనిఖీ చేసిన జిల్లా జడ్జి

**నందికొట్కూరు,మే 17,ప్రభతవార్త:**
పట్టణంలోని సబ్‌జైలును శుక్రవారం జిల్లా జడ్జి బి.లీలావెంకటశేషాద్రి ఆకస్మిఖ తనిఖీ చేశారు. నేషనల్ లీగల్ సర్వీస్‌అథరిటి వారి దేశాల మేరకు జైలు పర్యవేక్షణలో బాగంగా జిలా జడ్జి మరియు చైర్మన్ కర్నూలు జిల్లా లీగల్ అథారిటి కర్నూలు వారు నందికొట్కూరు జైలును సంధర్శించి జైలులో ఉన్న ముద్దాయిలతో మాట్లాడి వారి సమస్యలను, పరిశుభ్రత, ఆరోగ్య సమస్యలను, మానసిక స్థితి, జీవన విధానం అడిగి తెలుసుకున్నారు. న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా వారికి న్యాయ సలహాలను వివరించారు. అనంతరం ఆయన స్టోర్ గదిలోని బియ్యం ఇతర వస్తువులను పరిశీలించి ఖైదీలకు పెట్టే ఆహారం వివరాలను తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి విద్య, న్యాయవాది అరుణ్‌కుమార్, సబ్‌జైల్ సూపరిన్‌డెంట్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు,



# కుగ్రామంలో.. విద్యాకుసుమం..!

**: లక్ష్యసాధనలో వినోద్‌కుమార్**
**: దళిత కుటుంబంలో ఉన్నత విద్యావంతుడు**
**: కేరళ సెంట్రల్ యూనివర్శిటీలో పిజి**
**: హైదరాబాద సెంట్రల్ యూనివర్శిటీలో పిహెచ్‌డి**
**: లండన్‌లో జరిగే ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఎంపిక**
**: గ్రామీణ ప్రాంత ముద్దుబిడ్డకు అభినందనలు**

**ప్యాపిలి మే17ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో విద్యాకుసుమాలు పూస్తున్నాయి. తల్లితండ్రులు కూలీల పనులకు వెళ్ళి తమ బిడ్డలను మాత్రం ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిదు ్దతున్నారు. మారుమూల గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించి లండన్‌లోని బాత్ యూనివర్శిటిల జరిగే ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ కు భారతదేశంలో గ్రామీణ రుణ వ్యవస్ధ అనే అంశంపై ప్రసంగకునిగా ఎంపికై జన్మభూమికి, తల్లితండ్రులకు, దేశానికి గర్వకారణంగా నిలిచిన ఉన్నత విద్యావంతుడైన వినోదకుమార్ విద్యా ప్రస్దానంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం. ప్యాపిలి మండల పరిధిలోని ఊటకొండ గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన మాదిగ మల్లప్ప, లక్ష్మమ్మ దంపతులకు ముగ్గ ురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వారిలో చిన ్న కుమారుడైన వినోద్‌కుమార్ పిహెచ్‌డి చేసి గ్రామానికి గుర్తింపును తీసుకుని వచ్చా రు. గ్రామంలోని పాఠశాలలో ఒకటవ తరగతి నుండి నాలగవ తరగతి వరకు చదువుకున్నారు. ఐదవ తరగతి నుండి ఎనిమిది తరగతి వరకు ఎస్సీ హస్టల్ ఉంటూ జలదుర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించారు. డోన్‌లోని ఎస్సీ హస్టల్‌లో ఉంటూ ఎస్‌కెపి హైస్కూల్‌లో 9,10తరగతిని చదివి ఉత్తీర్ణతను సాధించారు. డోన్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, డీగ్రీ కళాశాలలో డీగ్రీని పూర్తి చేశారు. అదే విధంగా సాయిశ్రీ బిఈడి కళాశాలలో బిఈడిని పూర్తి చేసి పట్టాను అందుకున్నారు. డీగ్రీ వరకు గ్రామానికి సమీపంలోని ప్రాంతాలలో చదివిన వినోద్‌కుమార్ కేరళలోని సెంట్రల్ యూనివర్శిటిలో సోషల్ వర్క్‌లో పిజి చేశారు. 2017 సంవత్స రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్ ్శటిలో ఎంపిఎల్ పూర్తి చేసి ప్రస్తుతం పిహెచ్‌డి చేసు ్తన్నారు. జూన్ 19 నుండి 21 వరకు మూడు రోజుల పాటు లండన్లోని బాత ్ యూనివర్శిటిలో జరుగుతున్న రెండవ ఇంటరే ్నషనల్ కాన్ఫరెన్స్ కు ఎంపిక అయ్యారు. ఈ సదస్సులో భారతదేశంలో గ్రామీణ రుణ వ్యవస్థ అనే అంశంపై వినోద్‌కుమార్ ప్రసంగించనున్నారు మారుమూల పల్లె నుండి లండన్ వరకు: ప్యాపిలి మండలంలోని మారుమూల గ్రామమైన ఊటకొండ గ్రామం నుండి



వినోద్‌కుమార్ విద్యా ప్రస్దానాన్ని ప్రారంభించి అంతర్జాతీయ వేదిక వరకు చేరుకుని దేశఖ్యాతిని తీసుకుని వెళా ్లరని చెప్పవచ్చు.

విద్యాబ్యాసంలో ఎటువంటి ఆటంకాలు లేకుండ పిహెచ్‌డి వరకు కోనసాగించిన వినోద్‌కుమార్ విద్యా కౌశాలన్ని నేటి విద్యార్ధులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యావంతులుగా మారి దేశానికి తలమానికంగా నిలవాలి. పేద కుటుంబంలో జని ్మంచినప్పటికి ఎదురు లేకుండ విద్యాబ్యాసంలో ఎనలేని ప్రతిభను కనపరిచి ఉన్నతంగా ఎదిగిన వినోద్‌కుమార్‌ను పలువురు అభినందిస్తున్నారు. వినోద్‌కుమార్ మరిన్ని ఉన్నత స్ధానాలను సాధించాలని కోరుకుందాం

## టెన్షన్.. జూన్ 4న అటెన్షన్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చేసినట్లు సమాచారం. అధికార ఓటుకింత చొప్పున కుటుంబంలో ఎంత మంది ఓటర్లు ఉంటే అంతమందికి పంపిణీ చేశారు. అయితే ప్రతి పక్ష పార్టీ మాత్రం కొన్ని వార్డులలో కొంతమంది ఓటర్లకు మాత్రమే డబ్బులు పంపిణీ మిగిలిన ఓటర్లకు డబ్బులు ఇవ్వకపోవడంతో ఓటర్లు తీవ్ర స్థాయిలో మండిపడుతూ ప్రతిపక్ష కౌన్సిలర్లను ప్రశ్నిస్తే..మాకు డబ్బులు అందలేదు, వచ్చిన తరువాత ఇస్తాం అని చెప్పి చేతులు దులుపుకున్నట్లు సమాచారం. దీంతో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఇంటి దగ్గరకు వెళ్లి మాకు డబ్బులు ఎందుకు ఇవ్వలేదని..మాకు డబ్బులు ఇవ్వాలని ఓటర్లు ఆందోళన చేసినట్లు సమాచారం. దీంతో ఓటర్లు ప్రతిపక్ష పార్టీపై మండి పడుతూ అధికార పార్టీ వైపు ఓటర్లు మొగ్గు చూపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఓటర్లు మాత్రం ఓటుకింత అని తీసుకొని..ఓటు మాత్రం ఎవరికి వేశారనేది..రహస్యంగానే ఉండిపోయింది. కొంతమంది ఓటర్లను పోలింగ్ కేంద్రాల దగ్గర పార్టీ నాయకులు అడిగితే..మీ పార్టీకే వేశాం అని చెప్పి చేతులు దులుపుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో అభ్యర్థుల్లో ఓటు ఎవరికి వేశారనేది..స్పష్టంగా తెలికయపోవడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎవరికి వారు మేం గెలుస్తామని చెబుతున్నారే గాని సుమారుగా ఇన్ని వేల ఓట్లతో గెలుస్తామని ఎవరూ చెప్పలేకపోతున్నారు. ప్రతి ఎన్నికలకు ప్రజల్లో ఒక ఆలోచన, అవగాహన పార్టీల మీద ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఓటింగ్ శాతం పెరిగింది. ఇలా పెరిగిన ఓటింగ్ శాతం ఏ పార్టీకి అనుకూలంగా ఉంటుందో అంచనా కూడా అందడం లేదు. గెలుపు అభ్యర్థులు ఎవరన్నది తెలుసుకోవాలన్న టెన్షన్ జూన్ 4న అటెన్షన్ అవుతారు.

## ఎసిబి అధికారులు వచ్చారంటూ పత్తాలేని లేఖర్లు..

:-నిర్మాన్యూష్యమైన సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం..



**కోసిగి, మే 17, ప్రభాతవార్త :** అవినీతి నిరోధక శాఖ అధికారులు కోసిగికి వచ్చారంటూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు తిష్టా వేసుకున్న దస్తావేజు లేఖర్ల దుకాణాలను మూసివేసి పత్తాలేకుండా పోయారు..అంతేకాక సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం కూడా నిర్మానుష్యంగా మారింది.. శుక్రవారం కోసిగికి ఏసీబి అధికారులు వచ్చారంటూ ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు చేస్తున్నట్లు తెలుసుకున్న దస్తావేజ్ లేఖర్ల (డాక్యుమెంటరీ రైటర్లు) తమ దుకాణాలను మూసుకుని భయంతో వెళ్లిపోయారు..అంతేకాక వివిధ డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేసుకునే వారితో కిటకిటలాడు ఉంటున్న సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం కూడా నిర్మాన్యుష్యంగా మారింది.. ఏసీబి అధికారులు దాడులు చేస్తే ప్రభుత్వ కార్యాలయాలపైనే చేస్తారే గానీ ఇలా ప్రైవేట్ వ్యక్తులపై కాదు అంటే దస్తావేజ్ లేఖర్లపై కాదు.. కానీ ఇక్కడ మాత్రం ఏసీబి అధికారులు వచ్చారంటూ భయపడిన దస్తావేజు లేఖర్లు పత్తాలేకుండా పోవడంతో వారు ఎందుకు భయపడుతున్నారో ఎంతకు చేతివాటానికి పాల్పడుతున్నారోనని తెలుస్తోంది.. కాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు సెలవున్న రోజుల్లో కూడా దస్తావేజు లేఖర్లు తమ దుకాణాలను తెరుచుని పనులు చేస్తుండగా శుక్రవారం మాత్రం మూకుమ్మడిగా మూత వేసుకుని పోవడం విశేషం.. ఏసీబి దాడులకు అధికారులు వచ్చారా అని సబ్ రిజిస్ట్రర్‌ను విలేకర్లు అడగగా ఎవరు రాలేదని చెప్పారు. మరి రిజిస్ట్రర్‌కు ప్రజలు లేరు కదా అని అడగగా డాక్యుమెంట్లు తక్కువగా వచ్చాయని అన్ని పూర్తి చేశామని చెప్పడం జరిగింది.. ఇక దస్తావేజ్ లేఖర్లు ఎందుకు దుకాణాలు మూసివేసారని అడగగా తమకు ఈ రోజు ఏమి పనిలేదని, ముఖ్యంగా కార్యాలయంలో సైట్ పోయిందని, అందుకే పని ఏమి లేదని తాము దుకాణాలు మూసివేసామని చెప్పడం విశేషం.. మరి ఇది ఎంత వరకు నిజమనేదే నిగ్గుతేల్చాసి ఉంది.. డాక్యువమెంట్ రైటర్లు వేలకు వేలు రుసుంను అక్రమంగా తీసుకుంటున్నారని ఏసీబి అధికారులకు తెలిసిపోవడంతో వారు కోసిగి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు దస్తావేజ్ లేఖర్లపై కూడా దాడులు నిర్వహించే అవకాశం ఉన ్నట్లు తెలుస్తోంది.. ఏది ఏమైనా ఎప్పుడైనా అకస్మాత్తుగా ఏసీబి దాడులు జరుగువచ్చుననే భయంతో డాక్యుమెంట్ రైటర్లు ఉన్నట్లు తెలుస్తోంది..

## శ్రీశైలం రక్షక భటుడికి అదికార లంచనాలతో అంత్యక్రియలు



**శ్రీశైలంప్రాజెక్టు,మే17,ప్రభాతవార్త :** శ్రీశైలం ఒకటవ పట్టణ పోలిస్ స్టేషన్‌లో విధులను నిర్వహిస్తూ సర్విస్ తుపాకితో బలవన్మరణంకు పాల ్పడిన బి,శంకర్‌రెడ్డి(46)సంవత్స రాలు స్వస్థలమైన కర్నూల్ టౌన్ జారహాపురంలో కె.సి కెనాల్ దగ్గర శుక్రవారంనాడు అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.విధుల పట్ల అంకిత భావంతో పనిచేసే తమ తోటి సహచర ఉద్యోగిని కోల్పవడం భాదకరం అని శ్రీశైలం సి.ఐ ప్రసాదరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డి.ఎస్.పి ఎ.శ్రీనివాసరావు,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## పొలంలో నిలిచిన వర్షంపు నీరు

–శుక్రవారం తెల్లవారుజామున 25.4 ఎంఎం వర్షం

**గోనెగండ్ల మే 17 ప్రభాతవార్త :** గత రెండు మూడు రోజులుగా గోనెగండ్ల మండలంలో వర్షం ఆశాజ నకంగా కురుస్తుంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత సోమవారం తెల్లవారుజామున గోనెగండ్ల మండలంలో 54.5 ఎంఎంల వర్షం కురిసింది అదేవిధంగా శుక్రవారం తెల్లవారుజామున 25.4ఎంఎం వర్షం కురియడంతో రైతులు పోలాలలో పనులు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.గోనెగండ్ల, హెచ్ కైరవాడి,కులుమాల,అలువాల,గాజులదిన్నె,ఐరన్‌బండ గ్రామాలలో వర్షం బాగా కురిసింది. పంట పోలాలలో వర్షపు నీరు నిలిచింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు రైతులకు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు తెలుపుతున్నారు.

## నిత్యన్నదాన వితరణకు లక్ష రూపాలయలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,మే17,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు కృష్ణజిల్లా వాస్తవ్యులు వెలంకి సీతరామదాసు కుటుంబ సభ్యులు రూ.1,00,007/-ల విరాళమును పర్యవేక్షకులు సి.మధుసుదన్‌రెడ్డికి అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

## అంకాళమ్మవారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే17,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డా యి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం,కుంకుమోదకం,గందోదకం,పుష్పోదకం,విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## విశేషంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ



**శ్రీశైలంప్రాజెక్టు,మే17,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు,మే17,ప్రభాతవార్త ౹౹**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)శుక్రవారంనాడు ఇ.ఆర్.కె.వి.ప్రసాదరావు మరియు వారి బృ:ధ:; కర్నూలు వారిచే గాత్రకచ్చేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ గాత్రకచ్చేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహాగణపతిం,భో...శంభో శివశంబో,చాలదా ఈ జన్మ చాలదా,నమ:వివాయ, హరహరశంభో,శంభోశంకరా గౌరి శంకరా,కైలాసగిరి నివాసా,గంగాతరంగా,శ్రీశైలవాసా తదితర గీతాలను ఆర్.కె.వి. ప్రసాదరావు,మునిదాసు,సోమశేఖర్ తదితరులు అలాపించారు.ఈ కార్యక్రమానికి కీ బోర్డు సహకారాన్ని మునిస్వామి,తబలా సహకారాన్ని జి.కృష్ణయ్య అందించారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## సబ్‌జైలును తనిఖీ చేసిన జిల్లా జడ్జి



**పత్తికొండ,మే 17,ప్రభాతవార్త**

పట్టణంలోని సబ్‌జైలును జిల్లా జడ్జి రాంభూపాల్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా జడ్జి రాంభూపాల్‌రెడ్డి పత్తికొండ సివిల్ జడ్జి భారతి,సబ్ జైలు ఇంచార్ ్జ సూపరింటెండెంట్ చంద్రమోహన్‌లతో కలిసి జైలులో పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ జైలులో ఖైదీలు సత్రవర్తనతో మెలగాలన్నారు. ఖైదీలు జైలు నుండి విడుదలయ్యాక ఎలాంటి గొడవలకు వెళ్లకుండ కుటుంబంతో కలసిమెలసి ఉండాలన్నారు. తమ పిల్లలను బాగా చదివించి విద్యావంతులను చేయాలన్నారు. అలాగే జైలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## రవిచంద్రరావుకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు

**కొత్తపల్లి,మే 17,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని దుద్యాల గ్రామ వాసి రవిచంద్రరావుకు రాయలసీమ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన వైవా వాయిస్ కమిటీ సిఫార్స మేరకు డాక్టర్ ఫిలాసఫీ అవార్డు దక్కింది. రవిచంద్రరావు సమర్పించిన గ్రంథం ఏకాలజి ఫ్లోరిస్ ్టట్ డైవర్సిటి ఆఫ్ నల్లమల ఫారెస్ట్ కర్నూలుకు అవార్డు అర్హత సాధించింధి. ప్రస్తుతం రవిచంద్రారావు డోన్ మండలం కమలాపురంలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. అవార్డు రావడంతో గ్రామస్తులు, స్నేహితులు అభినంధించారు.

## వైసిపిదే మరోసారి అధికారం

**– ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్,జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి**

**దేవనకొండ,మే 17,ప్రభాతవార్త**



రాష్ట్రంలో మరోసారి వైసిపిదే అధికారమని ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్,జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం,అభివృద్ధి మరోసారి వైసిపిని గెలిపిస్తుందన్నారు. గత ఎన్నికల కంటే ఒక్క సీటైనా ఎక్కువ గెలుస్తుందని జోస్యం చెప్పారు. ఎంపి స్థానాల్లోనూ వైసిపి ఏకపక్ష విజయాన్ని నమోదు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే రెండోసారి సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి విశాఖలోనే ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత ఎన్నికల్లో భారీగా ఓట్లు పోలైన అంశంపై మీడియా ప్రతినిధులు అడుగగా గడిచిన ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమం,చేసిన మేలుకు కృతజ్ఞతగా పెద్దఎత్తున గ్రామీణ ప్రజలు వైసిపికి ఓటేశారని జగన్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఓటేశారన్నారు. కేంద్రంలో అధికారం చేపట్టేందుకు ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ సీట్లు రావని కేంద్రంలో ప్రభుత్వాన్ని నెలకొల్పే పార్టీకి వైసిపి మద్దతు కచ్చితంగా అవసరమవుతుందన్నారు.

## ప్రజలు రక్తపోటు నివారణపై ఆరోగ్య జాగ్రత్తలు పాటించండి

**: పట్టణంలో ప్రభుత్వ వైద్యశాలలో ప్రపంచ రక్తపోటు దినోత్సవ వేడుకలు**
**: ఆరోగ్యకరమైన అలవాట్లతో రక్తపోటుకు విముక్తి : డాక్టర్ రాయుడు**



**ఆత్మకూరు మే17,ప్రభాతవార్త:** ప్రజలతో ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన పెంపోందించే విదంగా వైద్యశాఖ అధికారులు ముందుండాలని ఆత్మకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిడెంట్ డాక్టర్ రాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రపంచ రక్తపోటు దినోత్సవ వేడుకల సందర్భంగా వైద్యశాలకు వచ్చిన రోగులతో సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి అన్ని సర్వ రోగాలకు వైద్యసేవలు



అందించే విదంగా ముందుకు వెళ్లాలని గుర్తు చేశారు. రక్తపోటును నివారించేందుకు అత్యధికంగా కూరగాయాలు, ముది ద్యానాలు, ఉప్పు, పండ్లు తక్కువగా ఉండే ఆహర పదార్థాల వినియోగంతో పాటు క్రమం తప్పని శారీరక వ్యామాలు కొనసాగించేల వారిలో వ్యాయమం చేసేల అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజలో రక్తపోటు నివారించి జీవన ప్రమాణాలను పెంపోందించేందుకు పునరకింతం అవుతామని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వచ్చే రోగులకు మెరుగైన మౌళిక వైద్య సేవలు అందించి ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు ఆరోగ్య సలహాలు సూచనలు తెలియజేస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, స్టాప్ నర్సులు వసంత, నర్సింగ్ అధికారి సరోజినిదేవి, మానస, శివమ్మ, రాఘవకృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**బనగానపల్లె,మే17, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణ, పరిసర గ్రామాల్లో నేడు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏఈఈ శ్రీనివాసులు తెలిపారు. 3వ శనివారం కావడంతో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు బనగానపల్లె సబ్‌స్టేషన్, పాతపాడు సబ్‌స్టేషన్ మరియు పసుపల సబ్‌స్టేషన్‌లల్లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం కలుగునని, కావునా విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.



# అబురపరిచే అహోబిలేశుని సన్నిధి



**అహోబిల మఠం (శ్రీ అహోబిల మఠం అని కూడా పిలుస్తారు) అనేది వడకలై శ్రీ వైష్ణవ మఠం సా.శ. 1400 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పూర్వ కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ మండలం, అహోబిలంలో వేదాంత దేశిక వడకళై సంప్రదాయాన్ని అనుసరించి స్థాపించబడింది.ఇది ఆదివాన్ శతకోప స్వామి (వాస్తవానికి శ్రీనివాసాచార్య అని పిలుస్తారు)కి ఆపాదించబడింది.అధివాన్ శతకోప, వడకళై సన్యాసి, వేదాంత దేశిక గొప్ప శిష్యుడు, ప్రసిద్ధ శ్రీ వైష్ణవ ప్రఖ్యాత నడదూర్ అమ్మాళ్ పండిత వారసుడు, ఘటికాశతం అమ్మాళ్ శిష్యుడు, స్థాపించాడు. పాంచరాత్ర సంప్రదాయం ఆధారంగా ఈ మఠాన్ని స్థాపించారు.**

అహోబలం హిందూ యాత్రికులకే కాక, పర్యాటక కేంద్రంగా, కొండలు, నదులు, ప్రకృతి అలంకారాలకు నైసర్గిక స్వరూపాలు. ఇది ముఖ్యంగా వైష్ణవ యాత్రికులకు పవిత్ర పుణ్యక్షేత్రం. పురాణ ప్రసిద్ధిగాంచిన





అహోబిలాన్ని అహోబలం అని కూడా వ్యవహరిస్తారు. నరసింహుడి బలాన్ని, శక్తిని దేవతలు ప్రశంశించడం వల్ల అహోబలమైనది. ఎగువ మహోబలంలో ప్రహ్లాదుని తపస్సుకు మెచ్చి స్వయంభువుగా బిలంలో వెలిసినాడు కావున అహోబిలం అని కూడా పిలుస్తారు. నరహరి తన అవతారాన్ని భక్తుల కోసం తొమ్మిది ప్రదేశాలలో ప్రకటించాడు కావున నవనారసింహక్షేత్రం అని అంటారు. నవనారసింహులలో దిగువ అహోబిలంలో పేర్కొనబడలేదు. కాని ఈ ఆలయప్రాశస్తం అమోఘమైనది. ఇక్కడికి వచ్చిన భక్తులు ఎగువ దిగువ అహోబల పుణ్యక్షేత్రాలను సందర్శించి తరిస్తారు. ఈ క్షేత్రం నంద్యాల జిల్లాలోని నంద్యాల రైల్వేస్టేషన్ కు 68 కిలోమీటర్ల దూరంలోని ఆళ్ళగడ్డకు 24 కిలోమీటర్ల దూరములో ఉంది. అన్ని ప్రధాన క్షేత్రముల నుండి అహోబిలం చేరడానికి మార్గాలు, రవాణా సౌకర్యములున్నవి. ఈ క్షేత్రం సముద్రమట్టమునకు 2800 అడుగుల ఎత్తులో ఉంది. అహోబలంలో ప్రదానమయినది భవనాశిని నది. లక్ష్మీనరసింహుని పద సరసజములు కడిగే పాద్యంగా గగన గంగ భువికి దిగి వచ్చింది. ఈ దివ్య తీర్థంలో స్వయంభువుగా వెలసిన దేవదేవుడు ఉగ్రనరసింహస్వామి. పరమ భాగవతుడయిన ప్రహ్లాదుని రక్షించడం కోసం హిరణ్యకశిపుణ్ణి వధించడం కోసం హరి నరహరిగా ఆవిర్భవించాడు. ఆ అవతార కథ సాగిన ప్రదేశమే ఈ అహోబలక్షేత్రం. దిగువ అహోబలంలో వెలసిన ప్రహ్లాదవరదుని సన్నిధానం లక్ష్మీనరసింహస్వామి విశిష్ట అద్వైతాలకు కార్యకలాపాలకు కేంద్రం. వేద ఘోషలతో దివ్యప్రబంధ సూక్తులతో అర్చకుల ఆరగింపులతో కోలాహలంగా ఉంటుంది. శ్రీ కార్యపరుల పరమ భక్తుల ఏకాంత భక్తికి అమృతవల్లి సమేత నరసింహుడు పరవశించి సేవింపవచ్చిన వారికి కోరకనే వరాలు అనుగ్రహిస్తాడు. ప్రహ్లాద వరదుడు లక్ష్మీ సమేతుడై సుందరంగా శేషపీఠం మీద అవతరించాడు. వీరి సహితంగా అమృతవల్లి సన్నిధి అండాల్ సన్నిధి ఉన్నాయి. ఇక్కడ వైష్ణవ ఆచార్యులకు, అళ్వారులకు ప్రత్యేక సన్నిధాలున్నవి. వేంకటేశ్వరునకు పద్మావతి వివాహ సమయమున శ్రీ నరసింహస్వామిని ప్రతిష్ఠించి ఆరాధించాడు కావున ఈ ఐతిహ్యానికి గుర్తుగా వెంకటేశ్వరుని సన్నిధి, కళ్యాణ మంటపం ఉంది. ప్రహ్లాద వరదుడు ఉభయనాంచారులయిన శ్రీదేవి, భూదేవి విగ్రహాలు స్వర్ణ కవచాలతో మూలమూర్తులకు దివ్యాభిషేకాలతో, దివ్య ఆభరణములతో నేత్ర పర్వంగా నిలిచింది. ఈ క్షేత్రం 108 దివ్య క్షేత్రములలో ప్రముఖమైంది. వైష్ణవ ఆళ్వారులు దర్శించి స్తుతించిన క్షేత్రమును మాత్రమే దివ్యక్షేత్రములు అంటారు. ఈ క్షేత్రం నల్లమల అడవులలో ఉంది. ఆదిశేషుడు పర్వతాకృతి పొందినాడని పౌరాణిక విశ్వాసం. ఈ పర్వత ప్రకృతి సౌందర్యానికి మురిసిపోయిన ఆదిశేషుడు వయ్యారంగా పవళించారు. ఆ పడగలపై శ్రీనివాసుడు, నడుముపై నారసింహుడు, తోకపై మల్లిఖార్జునుడు ఆవిర్భవించారు. వీరు నల్లమల మగసిరులుగా మలచారు. తిరుమల, అహోబిలం, శ్రీశైలం స్వయం వ్యక్త క్షేత్రాలు. అహోబిలక్షేత్ర ప్రసిద్ధికి, అభివృద్ధికి ఎందురో రాజులు, రాజన్యులు, ఎన్నో సేవలందించారు. పల్లవులు, చోళులు, విద్యానగరరాజులు, చాళుక్యులు, కాకతీయులు, విజయనగరరాజులు, రెడ్డిరాజులు అభివృద్ధికి వికాసానికి తోడ్పడినారు. 15వ శతాబ్దంలో తురుష్కుల దండయాత్రలో అహోబిలక్షేత్రం పడి నలిగిపోయింది. రంగరాయల ప్రభువు తురుష్కుల మీద విజయం సాధించి జీయరుగారికి అహోబిలక్షేత్రాన్ని అప్పగించి, జయానికి గుర్తుగా ఉన్నతోన్నత మయిన జయస్తంభాన్ని దేవాలయ చివరి ప్రాకారమందు స్థాపించాడు. ఇది ఇప్పటికి మనం చూడవచ్చు. పరమశివ భక్తుడయిన ప్రతాప రుద్రమహారాజు దినచర్య ప్రకారం శివలింగం పోతపోయగా నృసింహాకృతి వచ్చినందుకు ఆ విగ్రహాన్ని మొదటి అహోబిల పీఠాధిపతి వారికి అప్పగించి, జీవితాంతం నరసింహుని సేవించి పూజించాడు. ఈ క్షేత్రానికి నగరి, నిధి, తక్ష్యాద్రి, గరుడాద్రి, శింగవేళ్ కుంద్రం, ఎగువ తిరుపతి, పెద అహోబిలం, భార్గవతీర్థం, నవనారసింహ క్షేత్రం అనే పేర్లు కూడా కలవని పురాణములు చెప్పుచున్నవి. తురుష్కుల దండయాత్రలో విచ్ఛిన్నమయిన అహోబల్ క్షేత్రానికి 43వ పీఠాధిపతి పంచసంస్కారాలలో 44వ పీఠాధిపతి ఆశీస్సులతో మధురాంతకం నుండి అహోబలం మేనేజర్ గా నియమితులయిన ఆర్. లక్ష్మినారాయణ కాలమునుండి పూర్వవైభవాన్ని సంతరించుకుంటూ వస్తున్నది. ఇతను వేద, ప్రభంధము, అధ్యయనము, మూర్తులకు అలంకారము చేయడంలో నిష్ణాతులు. ఎన్నో ఉత్సవాలను భక్తుల సహాయంతో పూర్వ వైభవాన్ని సంతరించుకునేటట్లు చేశారు. అదే క్రమంగా పూర్వ వైభవాన్ని సంతరించుకుంటున్నది. అహోబిల నృసింహుని సుప్రభాత సుందర సేవలు, ఏకాంత సేవల వరకు సొగసులను నింపుకున్నది. నవరాత్రులు విశేష దినములలో అయ్యవారు, అమ్మవారు, అద్దాల మంటపంలో వింత వెలుగులు విరజిమ్ముతున్నారు. విజయదశమి, సంక్రాంతి పార్వేట ఉత్సవాలలో స్థానికులు, చెంచుల విన్యాసాలు, విల్లంబుల ప్రయోగాలు గ్రామీణ వాతావరణానికి అద్దం పడతాయి. ఆలయ విధులలో పూజ పునస్కారములలో తెలిసో తెలియకో జరిగిన శైతిల్యాలకు ప్రాయశ్చిత్తంగా, వర్చస్వంతంగా క్షేత్రం విరాజిల్లడానికి పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఎన్నో నిత్య సేవలు, ఆర్జిత సేవలు, ఉత్సవాలు, అభిషేకాలు, వేదాంత ఘోషలు, ప్రభంధ పారాయణములు, కళ్యాణోత్సవములు, ఆలయపాలకులు అనితరసాధ్యంగా నిర్వహిస్తారు. తీర్థయాత్రలలో ప్రధానమయిన మండపం (తలనీలాలు), స్నానం దర్శనం మొదలయిన వాటికిక్కడ అవకాశమేర్పడింది. దిగువ అహోబిలం చేరుకుని, ప్రహ్లాదవరదుని సేవించుకొని ఇక్కడికి 8 కి.మీ దూరములోనున్న ఎగువ అహోబిలంలోని గుహాంతర్భాగాన నిలిచిన అహోబల నృసింహుని అర్చించుకొని భవనాశిని జలాలతో సేద తీర్చుకొని ఓర్పుతో క్రమంగా నవనారసింహ క్షేత్రాలను దర్శించుకొని ప్రహ్లాద బడిలో బండ మీద నిలిచి భాగవత సుందర జ్ఞాపకాలను పొంది ఉగ్రస్తంభ ప్రదక్షిణలతో పుణీతమై తీర్థయాత్రను ఫలవంతం చేసుకోవడానికి నేడు చక్కని అవకాశమున్నది.

చరిత్ర : ఈ క్షేత్రాన్ని 1830ల్లో కాశీయాత్రచేసి దానిని గ్రంథస్థం చేసిన యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య తన కాశీయాత్రా చరిత్రలో వర్ణించారు. ఆయన వ్రాసిన ప్రకారం 1830 నాటికి ఎగువ అహోబిలానికి, దిగువ అహోబిలానికి నడుమ చీకటిగల అడవి ఉండేది. అప్పటికి ఈ స్థలం కుంభకోణం వద్దనుండే అహోబళం జియ్యరు వారి ఆధీనం. వారి ముద్రకర్త అహోబిలానికి రెండు క్రోసుల దూరానగల బాచపల్లెలో ఉండి ఈ స్థలాన్ని చూసుకునేవారు. ముద్రకర్త యెగువ, దిగువ స్థలాల్లో అర్చన చేసే అర్చకులిద్దరికీ అప్పుడప్పుడూ నెలకు రూ.6 చొప్పున జీతం ఇస్తూవుండేవారు. గుడి ఖర్చులకు జియ్యరు పంపే డబ్బు తప్ప మరే దారీ ఉండేది కాదు. హైదరాబాద్ రాజ్యపు దివాను పేష్కరు రాజా చందులాలా ఈ క్షేత్రానికి సంవత్సరానికి రూ. వెయ్యి చొప్పున ఇప్పించేవారు. దిగువ అహోబిలంలో కొన్ని పేదల గుడిసెలు ఉండేవని, ఎగువన అవీ లేవని, జలము రోగప్రదం కావడంతో మనుష్యులు నివసించేందుకు భయపడేవారని వ్రాశారు. ఫాల్గుణమాసంలో బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో 400 వరహాల హాశ్శీలు ఆదాయం వస్తూండేదని, దానిని కందనూరి నవాబు తీసుకుని గుడికి చేయాల్సిన సౌకర్యాల గురించి మాత్రం పట్టించుకునేవాడు కాదని వివరించారు. ఉప్పుతో సహా ఏమీ దొరకని ప్రాంతంగా ఉండేది. ఏవి కావాల్సినా బాచపల్లె నుంచి తెచ్చుకోవాల్సి వచ్చేది. అక్కడ ప్రతిఫలించియున్న పరమాత్మ చైతన్యము, స్వప్రకాశము చేత లోకులకు భక్తిని కలగజేయుచున్నది గాని, అక్కడ నడిచే యుపచారములు దానికి నేపాటికిన్నీ సహకారిగా నుండలేదు. అని ఆయన వ్రాశారు.%ళి15రి

**అహోబల మహత్యం :** ఈ పుడమి మీద ఉన్న నాలుగు దివ్యమైన నరసింహ క్షేత్రాలలో అహోబిల క్షేత్రం ఒకటి. రాక్షసుడైన హిరణ్యకశ్యపుని సంహరించడానికి తన భక్తుడైన ప్రహ్లాదుని రక్షించడానికి స్తంభమునందు, ఉద్భవించిన స్థలమే ఈ అహోబిలక్షేత్రము. ఈ స్థల పురాణం గురించి వ్యాస మహర్షి సంస్కృతంలో బ్రహ్మాండపురాణం అంతర్గతంలో 10 అధ్యాయాలు, 1046 శ్లోకములతో అహోబిలం గురించి వ్రాయబడింది.

**పార్వేట :** అహోబిల స్వామి వారు తన పెళ్ళికి తానే స్వయంగా భక్తులను అహ్వాఇస్తానని అన్నారట. ఆరు వందల సంవత్సరాల క్రితం ఆ నాటి ప్రప్రథమ పీఠధి పతి శ్రీ శఠ గోప యతీంద్ర మహదేశికన్ వారు ఈ బ్రహోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఆ నాటి నుండి ఈ నాటివరకు పర్వేట ఉత్సవాలు ఘనంగా 45 రోజుల పాటు జరగడం ఒక విశేషము. తిరుమలలో కూడా శ్రీ వారికి పార్వేట ఉత్సవాలు జరుగుతాయి. అటు పిమ్మట బ్రహ్మోత్సవాలు జరిగి గరుడోత్సవంతో అనగా మర్చి 17 న ఈ వేడుకలు పూర్తవుతాయి. అహోబిల స్వామి వారు తన వివాహ మహోత్సవానికి భక్తులను ఆహ్వానించడానికి అహోబిల పరిసర ప్రాంతంలో సుమారు 35 గ్రామాల్లో ఈ నలభైదు రోజులు సంచరిస్తాడు. పర్వేట ఉత్సవాలు ఈ గ్రామాలలో ఆ నలభైదు రోజులు జరుగుతాయి. ఈ నెలన్నర రోజులు అన్ని గ్రామాల్లో అందరికి పండగే. అన్ని వేడుకలె. స్వామి వారి పల్లకి మోసే బాధ్యత ఇక్కడి కొన్ని కుటుంబల వారికి తరతరాలుగా వంశ పారంపర్యంగా వస్తున్న ఒక సంప్రదాయము. సుమారు 120 మంది ఈ విధంగా స్వామి వారి సేవలో తరిస్తున్నారు.

**ఎగువ అహోబిలం :** ఎగువ అహోబిలంలో వేంచేసియున్న మూల విరాట్ కు ఉగ్రనరసింహస్వామి అహోబిల, అహోబల, నరసింహస్వామి, ఓబులేసుడు అని పిలుస్తారు. గరుడాద్రి, వేదాద్రి పర్వతముల మధ్యన ఈ ఎగువ అహోబిల ఆలయము ఉంది.

**దిగువ అహోబిలం :** శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠించిన లక్ష్మీనరసింహస్వామి వేంచేసినదే దిగువ అహోబిలం.అక్కడ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి.

నంద్యాల, ప్రభాతవార్తప్రతినిధి :

## సుస్థిర సమాజ అభివృద్ధిలో బిఎస్ఎన్ఎల్ కీలక పాత్ర...



**కర్నూలు మున్సిపల్, మే 17, ప్రభాతవార్తః** ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత స్వవం సందర్భంగా బిఎస్ఎన్ఎల్ భవన్ నందు జరిగిన కార్యక్రమంలో కర్నూలు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ జి రమేష్ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. భారత ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ పట్టణ ప్రాంతాలతో పాటు మారుమూల గ్రామాలకు, కొండ ప్రాంతాలకు కూడ టెలికాం సర్వీసులను విస్తరిస్తు సుస్థిర సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యంగా ఉందని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ 4జి సాచురేషన్ ప్రాజెక్టు ద్వారా ఏ టెలికాం అపరేటర్ కూడ కవర్ కాని సుమారు 25 వేల మారుమూల గ్రామాల్లో 4జి టవర్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. టెలికమ్యూనికేషన్ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల ద్వారా విద్య, వైద్యం వంటి అన్నిరంగాల్లో వేగవంతంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. జూన్ నెల నుంచి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 4జి సేవలను అందుబాటులోకి తీసుకొనివస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ "ఆత్మనిర్బర భారత్" అడుగులకు అనుగుణంగా దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతికతతో ఈసేవలను తీసుకోసు_న్నామని తెలిపారు. భారత్ ఫైబర్ ఇంటర్నెట్ సర్వీసుల ద్వారా అతి తక్కువ ధరలతో అత్యధిక నాణ్యత స్పీడ్‌తో ఇంటర్నెట్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. కాపర్ ద్వారా నడుస్తున్న ల్యాండ్‌లైన్ వాయిస్ మరియు ఇంటర్నెట్ సేవలు ఫైబర్‌లోకి త్వరితగతిన మార్పు. సాంకేతికంగా వస్తున్న మార్పులకనుగుణంగా బిఎస్ఎన్ఎల్ సంస్థ కాపర్ నుండి ఫైబర్‌కు సంపూర్ణంగా మార్చడానికి ల్యాండ్ లైన్ నంబరు మార్చకుండా, ఎటువంటి ఇన్సులేషన్ చార్జీలు లేకుండా, సెక్యూరిటి డిపాజిట్ లేకుండా, ఫైబర్ మోడెం చార్జీలు కస్టమర్లపై భారం పడకుండా గృహాలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు అన్నింటికి కాపర్ నుండి ఫైబర్(ఎఫ్‌టిటిహెచ్)లోకి త్వరితగతిన మారుస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డిజిఎం కె రాజేశ్వర్‌రావు, ఏజిఎం సేల్స్ అండ్ మార్కెటింగ్ బి వెంకటరాములు, ఏజీఎం అర్బన్ కరూ న్లు వి శ్రీను నాయక్, ఏజీఎం అపరేషన్ పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

:- పిడిఎస్‌యు తాలుక కార్యదర్శి మునిస్వామి

**ఆలూరు,మే 17,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలో ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు తాలుక కార్యదర్శి మునిస్వామి అన్నారు. శుక్రవారం పిడిఎస్‌యు ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మునిస్వామి మాట్లాడుతూ ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి రూ.లక్షలు ఫీజుల రూపంలో వసూలు చేస్తూ అడ్మిషన్లు చేస్తున్నారని మండిపడ్డారు. పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధనలు ఉన్నా ఆ నిబంధనలు తుంగలో తొక్కి ఒక తరగతికి రూ.10వేల నుండి రూ.15వేలు చొప్పున వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు వసూలు చేయకుండ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి రూ.లక్షలు దోపిడి చేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలకు ఒక అధికారిని నియమించి విద్యాసంస్థలన్నీ సందర్శించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న వాటిపై అలాగే అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పిడిఎస్‌యు ఆద్వర్యంలో విద్యాసంస్థల ఎదుట ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్,నాయక్,విక్రమ్,ఆదిత్య,ఈశ్వర్,అరవిందు,పవన్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ అనుమతి ఉన్న పత్తి విత్తనాలు మాత్రమే అమ్మాలి



**దేవనకొండ,మే 17,ప్రభాతవార్త :** ప్రభుత్వం అనుమతి ఉన్న పత్తి విత్తనాలను మాత్రమే అమ్మాలని పత్తికొండ ఏడిఎ విజయమోహన్,మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబులు ఫర్టిలైజర్ డీలర్లకు సూచించారు. శుక్రవారం మండలంలోని విత్తన దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డీలర్ సీడ్ లైసెన్స్ ఉన్న వాళ్లు మాత్రమే పత్తి విత్తనాలను అమ్మాలని ఏ కంపెనీకి సంబంధించిన సోర్స్ ఆఫ్ సర్టిఫికేట్ లేకపోతే సీజ్ చేస్తామన్నారు. బిల్స్ తప్పనిసరిగా ఉండాలని రిటైల్ టు రిటైల్ డీలర్లకు పత్తి విత్తనాలు అమ్మకూడదని తెలిపారు. రైతులకు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ అమ్మకూడదన్నారు. రైతు సోదరులు ఎవరు కూడా లూజు విత్తనాలు కానీ మరియు ఏ దుకాణంలో తీసుకున్నా బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండలంలో మేలో నార్మల్ వర్షపాతం 44సెం.మీలకు గాను 35సెం.మీల వర్షపాతం కురిసిందని మే చివరి మరియు జూన్ మొదటివారంలో ఎక్కువగా పత్తి విత్తనాలు శోయన్స్ జరుగుతాయి కాబట్టి అవసరమైన మేర పత్తి విత్తనాలు మరియు ఆర్‌బికెలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే మెర్చిసైడ్ టోరెంట్ ట్రస్ట్ కూడా ప్రతి షాపులో నిర్వహించడం జరిగిందన్నారు.

## "శిశు సంక్షేమ" చెంతలో బాలుడు



**కర్నూలు విద్య, మే 17, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా డోన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని డోన్ రైల్వేస్టేషన్ దగ్గర గుర్తుతెలియని బాలున్ని 15/5/2024న వదిలేసి వెళ్లారు. డోన్ సిడిపిఓ, సూపర్‌వైజర్లు, ఎడబ్ల్యుడబ్ల్యులు కలిసి డోన్ అర్బన్ పోలీస్‌స్టేషన నందు నమోదు చేయించి బాలున్ని హ్యాండోవర్ చేసుకొని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందుకు తీసుకురావడం జరిగింది. బాలుర సంక్షేమ కమిటీ కర్నూలు వారి ఉత్తర్వుల ద్వారా ప్రస్తుతం స్త్రీ, మరియు శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన శిశు గృహ కర్నూలు అఫీసులో ఉన్నారు. బాలునికి సంబంధించిన తల్లిదండ్రులు, బంధువులు ఏవరైనా ఉన్నయెడల వెంటనే వారి వద్ద ఉన్న అధారాలతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ లేదా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులతో కలిసి వారికి సంబంధించిన బాలున్ని తీసుకుపోవాల్సిందిగా కోరారు. ఒక వేళ ఈబాలుని కొరకు ఏవరు రాని యేడల 30 రోజుల తరువాత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నిర్ణయం మేరకు అనాధగా తీర్మానించి సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అధారిటి వారి నిబంధనల మేరకు దత్తత ఇవ్వబడును.

## మే నెలలో వికసించిన పుష్పాలు



**నందికొట్కూరు, మే 17, ప్రభాతవార్త:** సంవత్సరానికి ఒకసారి మాత్రమే వికసించే మే పుష్పాలు పట్టణంలోని డా.డి.వనజ ఇంటిలో పుష్పాలు వికసించాయి. వాటిని స్థానికి ఆసక్తిగా తిలకించారు.

## విద్యుత్ షాక్‌కు గురై బాలుడు మృతి



**పెద్దకడుబూరు రూరల్, మే 17, ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌కు గురై బాలుడు చాకలి శివ(11) మృతిచెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. చిన్నతుంబళం గ్రామానికి చెందిన చాకలి రామాంజిని కుమారుడు చాకలి శివ ఉదయం మిద్దెపైకి వెళుతుండగా పైన వేలాడుతున్న విద్యుత్ వైరును తాకడంతో షాక్‌కు గురై అక్కడే కిందకి పడిపోవడం జరిగింది. ఇది చూసిన తల్లిదండ్రులు బాలుడి వద్దకు పరుగెత్తుకు వచ్చారు. తల్లిదండ్రులు వచ్చేలోపు శివ మృతిచెందాడు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న తమ కుమారుడు కళ్ల ముందే విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందడంతో తల్లిదండ్రుల భాద వర్ణనాతీతం. తల్లిదండ్రుల రోధిస్తున్న తీరు ఇతరులకు కూడా కంటతడి తెప్పించింది.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో అడిషనల్ జడ్జి




**మంత్రాలయం, మే 17, ప్రభాతవార్త:** పసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై జిల్లా అడిషనల్ జడ్జి భూపాల్‌రెడ్డి శుక్రవారంమంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి, ఎస్ఐ గోపినాథ్ తదితరులు ఉన్నారు.

### డయోరియా బారీన పకుండా

## జాగ్రత్తలు తీసుకోండి - కలెక్టరు

### నీటిని కలుషితము కాకుండా చూడండి



**నంద్యాల, మే 17, ప్రభాతవార్తప్రతినిధి :**
జిల్లా ప్రమాదకరమైన డయోరీయా వ్యాది బారీన ప్రజలు పకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు వైద్యాదికారులకు ,జిల్లా పంచాయితీ ,గ్రామీణ తాగునీటి సరఫరా అదికారులకు అదేశాలు జారీ చేశారు. శుక్రవారము సాయంత్రము కలెక్టరేట్‌లోని అయన చాంబరులో డయోరీయాబారీన పకుండా ఉండేందుకు జాగ్రత్తలపై సంబందిత అదికారులతో సమీక్ష సమావేషము నిర్వహించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ బనగానపల్లె మండలంలోని రామతీర్థము అండిఅత్మకూరు మండలంలోని యర్రగుంట్ల గ్రామల్లో వాంతులు విరేచనాలతో బాదపడుతున్న బాదితులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని డియంహెచ్ఓను అదేశించారు. ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడముతో పాటు వ్యాది నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టరు అదేశించారు. త్రాగునీరు కలుషితము కావడము వల్లె డయోరియా వ్యాదులు ప్రభలే అవకాశము వుందని త్రాగునీటిని క్లోరినేషన్‌తో పాటు మంచినీటి ట్యాంకులను శుబ్రం చేయించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అర్‌డబ్ల్యుయస్ ,పంచాయితీ మున్సిపల్ అదికారులకు కలెక్టరు సూచించారు. పైపులైన్లు లీకేజిల మరమ్మత్తులు ముమ్మర పారిశుద్య పనులు చేపట్టి పరిశుబ్రంగా వుంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. డయోరియా వ్యాది బారీన పడకుండా సరైన సూచనలు సలహాలివ్వాలన్నారు. ఈ సమావేషములో మున్సిపల్ కమీషనరు నిరంజన్‌రెడ్డి డియం హెచ్ఎ వెంకటరమణ, డిపిఓ మంజువాణీ, అర్‌డబ్ల్యుయస్ ఎస్ఈ మనోహరు తదితరులు పాల్గొన్నారు.

# చెయ్యి తడిపితే ... నిబంధనలు గాలికే



- విచ్చలవిడిగా మినరల్ వాటరు ప్లాంట్లు
- ఎలాంటి అనుమతి లేకుండనే వంద అడుగుల వరకు బోర్లు
- రైతులు బోరు వేసుకోవాలంటే వంద అనుబతి..
- వ్యాపారానికి గంటలోనే అనేమతి



**నంద్యాల, మే 17, ప్రభాతవార్తప్రతినిధి :** మంచి నీటి వ్యాపారము భలే లాబసాటిగా మారడముతో ఎక్కడ పడితే అక్కడ బోర్లు వేసి మినరల్ వాటరు ప్లాంటును ఏర్పాటు చేస్తునా న్నరు. సహసిద్ధంగా పకృతి ప్రసాదించే నీటని కలికాంలో ఎవరు తాగటము లేదు. ఎవరు అడిగిన మినరల్ వాటరా అంటున్నారే తప్ప తాగాడానికి నీళ్ల ఇవ్వండి అని ఎవరు అడగడమే మాని వేశారు ఒక వేళ్ల నీరుఅడిగితే నీరు వస్తే మినరల్ వాటరా అంటు ఎదురు ప్రశ్న వేయడము పరిపాటిగా మారింది. దీనికి అసరాగా చేసుకుని మంచి నీటి వ్యాపారము భలే చౌక బేరమంటు వాటరు ప్లాంటు కోసం ఎక్కడ పడితే అక్కడ బోరు వేస్తున్నారు. అలాంటిదే జిల్లా కేంద్రమైన నంద్యాల చోటు చేసుకుంది. నంద్యాల పట్టణంలో ఏ వీదిలో చూసిన మూడు నాల్గు మానరల్ వాటరు ప్లాంట్లు దర్శనము ఇస్తున్నారు. దీనికి తోడు అ ప్లాంటు ఏకంగా 100అడుగులు లోతు వరము భూమిలోకి పైపులు దించుతున్నారు. అయితే భూమిలో నుండి బయటకు వచ్చిన నీటి శుద్ధి చేసే పనిలో బాగంగా 100లీటర్లకు 10లీగర్లు మాత్రము మినరల్ వాటరు ఉత్పత్తి అవుతుంది. ఈ మినరల వాటరు ఉత్పత్తికి బోరు నీటిని శుద్ధి కోసం అందులో వాడే కెమికల్ వల్ల వృదాగా పారి పోతున్న నీటిలో కెమికల్ ఉండటముతో అనీరు పొలాల్లోకి అలాగే ఖాళీ స్థలాల్లోకి చేరడముతో పొలాలు స్థలాలు పూర్తి ఉప్పలంగా మారుతున్నాయి. ఈ వాటరు ప్లాంటు ఏర్పాటు భూగర్బఖాఖ, రెవెన్యు మున్సిపాల్టి అనుమతుల ఇవ్వాలి. ఈ ప్లాంట్లకు అనుమతులు క్షణాలో్ల వస్తున్నాయి. అదే రైతులు పొలాల్లో బొర్లు వేసుకోవాలంటే నెలల తరబడి వేచి ఉండాలి. అలాగే వచ్చిన పిదప విద్యుత్ తదితర అనుమతుల కోసం కూడా నెల రెండు నెలపాటు అయా కార్యాలయా చుట్టు ప్రదక్షణ చేయాల్సి వస్తుంది. అదే మినరల్ వారటు పా ్లంటు ఏర్పాటు క్షణాల్లో అనుమతులు మంజూరు అవతున్నాయి. ఈమినరల్ వాటర్ ప్లాంటు వల్ల చాలా గ్రామాల్లో పొలాలు పూర్తి పాడు అవతున్నాయి. నంద్యాలలో అయితే ఎక్కడ పడిఒతే అక్కడ బోరువేసి వీటిని నిర్మాణము చేయడము భూమిలో తేమ శాతము తగ్గి పోతుంది. వేసవిలో నీటి కోసం నానా ఇబ్బందులు పడాల్సివస్తుంది. ఇప్పటికైన నంద్యాల ఎక్కడ పడితే అక్కడ బోర్లు వేయకుండా అపాలని ప్రజలు కోరుతున్నారు.



- గోవాలో హత్య చేసి కోసిగిలో తలదాల్చుకున్నట్లు అనుమానం..
- కోసిగిలో గోవా పోలీసులు రహస్యంగా గాలింపు...
- హంతకుల కోసం గోవా పోలీసులు కోసిగిలో వేట..

# హంతకుల వేట..

**కోసిగి, మే 17, ప్రభాతవార్త :** గోవాలో హత్య చేసి తప్పించుకుని తిరుగుతున్న హంతకులను పట్టుకునేందుకు గోవా పోలీసులు వేట ప్రారంభించారు.. ఇందులో భాగంగానే గత పదిరోజుల క్రితం ఒకసారి కోసిగికి గోవా పోలీసులు వచ్చి వెళ్లారు.. మళ్లీ గురువారం రాత్రి గోవా పోలీసులు వచ్చి హంతకుల కోసం గ్రామమంతా వేట కొనసాగించినట్లు విశ్వాసనీయ సమాచారం..దక్షిణ భారతదేశంలో గోవాకు ప్రత్యేక పర్యటక కేంద్రంగా పేరు ఉంది.. ఈ ప్రాంతానికి ప్రతి రాష్ట్రాల నుండి టూర్‌కు వెళ్తుంటారు.. కాగా ఇటీవల కాలంలో కోసిగి ప్రాంతానికి చెందిన యువకులు కూడా గోవా టూర్‌కు వేళ్లారు.. అక్కడ ఎంజాయ్ చేసారు.. వారి వద్ద నున్న డబ్బు అంతా అయిపోయింది..ఇక వారి వద్ద డబ్బు లేకపోవడంతో జల్సా చేసేందుకు ఇబ్బంది పడ్డారు..ఈ నేపథ్యంలో గోవాలోని వీధుల్లో సంచరిస్తున్న వీరికి ఒక పెద్ద ఇల్లు కనిపించింది..అక్కడకు వెళ్లి మంచినీరు కావాలని ఆ ఇంట్లోని మహిళను అడిగారు.. ఆ మహిళా ఇంట్లోకి వెళ్లి నీరు తీసుకొస్తుండగా ఇంట్లోకి చోరబడిన యువకులు అకస్మత్తుగా ఆ మహిళాపై దాడిచేసి గొంతు కోయడంతో ఆ మహిళ రక్తమడుగుల్లో పడిపోగా, ఈ అఘాయిత్యానికి పాల్పడిన ఆ యువకులు ఇంట్లో దొంగతనం చేసి చేతికి అందిన కాటికి దోచుకుని అక్కడి నుండి పారిపోయారు..ఈ సంఘటనపై గోవా పోలీసులు కేసు నమోదు చేసుకుని వివిధ కోణాల్లో విచారణ చేపట్టగా హత్యకు పాల్పడిన యువకుల సెల్‌ఫోన్‌ల ఐఎంఈ నంబర్ ఆధారంగా వారి స్థావరంను కనుగొన్నారు.. దీని ప్రకారం వారు కోసిగి ప్రాంతంలో సంచరిస్తున్నట్లు గోవా పోలీసులు గుర్తించి కోసిగి ప్రాంతానికి వచ్చినట్లు తెలుస్తోంది..గత పది రోజుల క్రితం కోసిగికి వచ్చిన గోవా పోలీసులు కోసిగి సమీపంలోని బాపులదొడ్డి గ్రామంకు చెందిన యువకుడిని విచారణ చేసినట్లు తెలుస్తోంది... అలాగే మరొక యువకుడికి కోసం కోసిగిలోని పలుచోట్ల గాలింపు చర్యలు చేపట్టి ఆచూకి లభించకపోవడంతో తిరిగి వెళ్లారు..గోవాలో జరిగిన మహిళ హత్యకు సంబందించి కోసిగి ప్రాంతానికి చెందిన ఓ యువకుడిని గోవా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం..ఇంకొక్క యువకుడి కోసం మరోసారి గోవా పోలీసులు కోసిగికి వచ్చినట్లు తెలుస్తోంది.. కోసిగి పోలీసులతో కలసి గోవా పోలీసులు గురువవారం రాత్రంతా గ్రామంలోని పలుచోట్ల తనిఖీలు చేపట్టారు..అంతేకాక ఈ యువకుడికి సంబందించిన బంధువులను, సమీప మిత్రులను కూడా విచారణ చేసినట్లు తెలుస్తోంది..ఎక్కడో దూర ప్రాంతంలోని గోవాలో హత్య చేసిన కోసిగి యువకుల గురించి ఇలా పలుమార్లు గోవా పోలీసులు కోసిగి వస్తుండడంతో గ్రామంతో పాటు మండలంలో ఇది చర్చనీయాంశంగా మారిందని చెప్పవచ్చు..జల్సాలకు అలవాటు పడి ఇలా దుర్మార్గానికి పాల్పడడంతో యువకుల పట్ల కోసిగి ప్రజలు విస్మయం చెందుతున్నారు..మరీ గోవా హంతకుల ఆచూకి లభించేనా అంటూ గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు..

## అదృశ్యమైన మహిళ - రైలు కింద పడి మృతి



**బేతంచెర్ల, మే17, ప్రభాతవార్త:** పట్టణంలోని కొత్తబస్టాండ్‌కు చెందిన వెలగటూరు లక్ష్మిదేవి (40) అనే మహిళ ఈ నెల 16న అదృశ్యమై 17వ తేది రైలు కిందపడి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. హెచ్‌కొట్టాల గ్రామానికి చెందిన లక్ష్మిదేవి, వెంకటేశ్వర్లు అనే దంపతులు బేతంచెర్లలో నివాసముంటున్నారు. లక్ష్మిదేవికి మతిస్థితిమితం సరిగా ఉండని కారణంగా 16వ తేది సాయంకాలం బేతంచెర్ల బస్టాండ్‌లో కోవెలకుంట్ల బస్సు ఎక్కి వెళ్లినట్లు తెలుసుకున్నారు. శుక్రవారం ఆచూకీ కోసం కోవెలకుంట్ల, ఇతర ప్రాంతాల్లో ఆరా తీస్తుండగా కడప జిల్లా యర్రగుంట్ల రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి మహిళ మృతి చెందినట్లు సమాచారం అందింది. ఫోటోల ద్వారా మృతి చెందినది లక్ష్మిదేవేనని కుటుంబ సభ్యులు గుర్తించారు. ప్రమాదవశాత్తూ రైలు కిందపడిందా లేదా ఆత్మహత్య అన్నది తెలియలేదు. ఈ ఘటన పై రైల్వే పోలీసులు కేసు నమోదుచేసుకుని ప్రొద్దుటూరు వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతురాలికి భర్తతోపాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## రోజులు గడిచే కొద్ది అభ్యర్థులో.. గెలుపు ఓటమిలపై టెక్షన్.. టెక్షన్..!

- జూన్ 4న జరగబోయో ఓట్ల లెక్కింపులో ఏ పార్టీ గెలుపోందెను
- మా పార్టీ గెలుపు అంటున్న నేతలు



**ఆత్మకూరు మే17, ప్రభాతవార్త:** సాధారణ సార్వత్రిక ఎన్నికల్లో ముగిసి పోవడంతో నేతలు అభ్యర్థులు కాస్తా ఊపిరి పీల్చుకున్నట్లు అయిందని చెప్పవచ్చు. అయితే గెలుపు ఓటమిలపై అభ్యర్థులు రోజులు గడిచే కొద్ది టెక్షన్.. టెక్షన్.. మొదలైందని చెప్పవచ్చు. శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి, వైసిపి పార్టీల అభ్యర్థులపై మా పార్టీ గెలుపొందుతుందంటూ వైసిపి నాయకులు, టిడిపి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నేతలు దీమా వ్యక్తం చేస్తున్నప్పటికి నియోజకవర్గంలో ఎక్కడా చూసిన ఓట్ల లెక్కింపు పైనే చర్చలు కొనసాగుతునే ఉన్నాయి. ఈ నెల 13వతేదిన జరిగిన ఓటింగ్‌లో దాదాపు శ్రీశైలం నియోజకవర్గంలో 82శాతం తమ ఓటు హాక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. జూన్ 4వతేదిన జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో మా పార్టీ గెలుస్తుందంటూ ముందుకు వెళ్తున్న నేతలకు అర్థం కానీ పరిస్థితులు నెలకొంది. ఒకవేళ ఓటర్లలో మార్పు వస్తే తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాల పాటు ఏకదాటిగా నడిపించిన సర్కార్‌కు ఉహించని మలుపుతో పార్టీ క్యాడర్ దెబ్బతిసి సంక్షేమం అభివృద్ధి మహనగరాలతో పాటు, జిల్లాలు పునరవిభజనలు చేసిన్నప్పటికి ఆశించినంత ఫలితం లేకుండా పోయిందని చెప్పవచ్చు. చివరకు ఓట్ల సమయంలో ఓటర్లకు ఓటుకు నోటు విషయంలో వేలకు వేల రూపాయాలు డబ్బులు పంపిణి చేసిన తెలంగాణ సర్కార్ గత ప్రభుత్వం అధికారంలోకి రాలేక కాంగ్రెస్ పార్టీని అత్యధిక మోజార్టీతో ఓటర్లు అధికారంలోకి తీసుకోని వచ్చారు. ఇదే తరహాలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార పార్టీలో అభివృద్ధి, సంక్షేమం జరగకపోతే ప్రజలో మార్పు వస్తే టిడిపి పార్టీనే ప్రజలు ఆశీర్వాదిస్తున్నట్లు మరో సమాచారం. శ్రీశైలం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో ప్రభాతవార్త పాఠకులకు ప్రత్యేక సర్వేను నిర్వహించింది. శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని ఓటర్లు 6వేల నుంచి 15వేల మెజార్టీతో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని గెలిపిస్తున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇదే తరహాలోనే వైసిపి పార్టీలో అధికార పార్టీ నేతలు వైసిపి అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిని 2024 సంవత్సరంలో జరిగిన సాదారణ ఎన్నికల్లో వైసిపి పార్టీకి మోజార్టీ వస్తుందని ఆ పార్టీ నేతలు దీమా వ్యక్తం చేస్తున్నారు. ఎవరివారే సర్వేలపై ఆధారపడి మా పార్టీ అధికారంలోకి వస్తుందంటూ నేతలతో పాటు విద్యావంతులు, రాజకీయ విశ్లేషకులు మేధావులు జూన్ 4న జరగబోయో ఎన్నికల కౌంటింగ్ రోజు అభ్యర్థుల భవిత్యం తేలుతుందని ఆశా బావం వ్యక్తం చేస్తున్నారు.